

# సాహితీమూర్తుల సహవాసం

## - నరిశెట్టి ఇన్నయ్య



శ్రీ నరిశెట్టి ఇన్నయ్యగారు ప్రముఖ పాత్రికేయులు, రచయిత, మానవతావాది, హేతువాది. ఎంతోమంది సాహితీమూర్తులతో ఆయనకి సన్నిహిత పరిచయాలున్నాయి. ఒక్కో సాహితీమూర్తితో తన స్నేహ పరిమళాలని నెలకొకటిగా ఈ శీర్షికలో కౌముది పాఠకులతో పంచుకుంటున్నారు.

# నేను రాసిన పత్రికలు - నాకు తెలిసిన ఎడిటర్స్

## జమీన్ రైతు, వారపత్రిక

## ఎడిటర్ - నెల్లూరు శ్రీరామమూర్తి

## 16

చరిత్రగల వారపత్రికగా జమీన్ రైతు 90 ఏళ్ళ వయసులోకి వచ్చింది. ఆగకుండా కొనసాగుతున్న ఈ పత్రిక నెల్లూరు జిల్లా విశేషాలతో వినూత్నంగా ఆకర్షిస్తూనే వున్నది.

జమిన్ రైతు వార పత్రిక నెల్లూరు నుండి 1930లో వెంకటరామ నాయుడు ప్రారంభించారు.తొలుత ఆదివారాలలో వెలువడి, తరువాత శుక్రవారాలకు మారింది.

జమిందారి రైతు అనే పేరుతో మొదలై క్రమేణా జమీన్ రైతు గా మారింది

జమీన్ రైతు నిరంతరంగా ఇప్పటికీ కొనసాగటం విశేషం. ఆరోజులలో జమీందారులకు వ్యతిరేకంగా రైతుల హక్కులకోసం జరిగిన

పోరాటాలలో ఆచార్యరంగాతో కలిసి, నెల్లూరు రామానాయుడు ఉద్యమాలలో పాల్గొన్నారు. రైతుల వాణి వినిపించటానికి వారపత్రిక ప్రారంభించారు. రానురాను అది నెల్లూరు వాణిగా నిలదొక్కుకున్నది. నెల్లూరు వాసులు రాష్ట్రంలోనూ దేశంలోనూ ప్రపంచంలోనూ ఎక్కడున్నా ఆ పత్రికను తెప్పించుకుంటున్నారు. జిల్లాలో జరుగుతున్న విశేషాలను పత్రిక అందించటమే అందుకు కారణం.

జమీన్ రైతు కేవలం రాజకీయాలకే పరిమితం కాక, సామాజిక, సాంస్కృతిక విషయాలలో అందించటం సంప్రదాయంగా పెట్టుకున్నది.



రామానాయుడు అనంతరం ఆయన వారసుడుగా నెల్లూరు శ్రీరామమూర్తి, సంపాదకత్వం వహించి, పత్రిక నడిపారు. ఆయన 1970 ప్రాంతాలలో ఒకసారి శాసనమండలి సభ్యులయ్యారు. అప్పట్లో నేను న్యూ ఎమ్.ఎల్.ఎ క్వార్టర్స్ లో ఉండేవాడిని. `రాజధాని రాజకీయ లేఖ` ప్రతివారం రాయమని ఆయన నన్ను కోరారు. అయితే అప్పట్లో నేను ఆంధ్రజ్యోతి దినపత్రిక బ్యూరో ఛీఫ్ గా ఉన్నాను. కనుక పేరుతో ఆయన అడిగింది రాయటం మంచిది కాదు , పేరు లేకుండా రాస్తానని చెప్పాను. అందుకాయన అంగీకరించి సంతోషంగా ఆహ్వానించారు. శ్రీరామమూర్తి శాసనమండలి సభ్యులుగా ఉన్నంతకాలం రాజకీయ లేఖావళి పంపాను. మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించేవారు. అప్పుడప్పుడూ నెల్లూరు రాజకీయవాదులపై వ్యాఖ్యానాలు విమర్శలు వచ్చినప్పుడు శ్రీరామమూర్తికి ఇబ్బందులు ఎదురయ్యాయి. నేదురుమల్లి జనార్దన రెడ్డి నెల్లూరు జిల్లాలో ప్రముఖ రాజకీయవాది. పత్రిక సర్వసాధారణంగా ఆయన స్థానిక రాజకీయాలకు అనుకూలంగా వుండేది. శ్రీరామమూర్తిని వత్తిడి చేసి రాజకీయ లేఖను రాజధాని నుండి ఎవరు రాస్తున్నారని అడిగారు. కానీ, జర్నలిస్టు నైతిక సూత్రాల ప్రకారం ఆయన వెల్లడించలేదు. ఆయన నాకావిషయం చెప్పారు. ఇబ్బందిగా వుంటే రాయటం మానేస్తానని చెప్పాను. ఇంకొన్నాళ్ళు వత్తిడికి తట్టుకుని నిలబడగలిగారు. కాని రానురాను జనార్దనరెడ్డి వత్తిడికి తట్టుకోలేక తన ఇబ్బందులు నాతో వెల్లడించారు. నేను రాయటం మానేశాను. ఎప్పుడైనా ఒకసారి నా పేరుతో రాజకీయాలకు సంబంధం లేని వ్యాసాలు రాశాను. శ్రీరామమూర్తి నేను మిత్రులుగానే కొనసాగాము. ఆయన తదనంతరం డోలేంద్రప్రసాద్ ఎడిటర్ గా పత్రిక కొనసాగిస్తున్నారు.

# ★★ ★★ ఉగాది బిరుదులు ★★ ★★

**రాష్ట్రపతి పట్టాభి—**
నిధిష్ఠాపనేత్యాది అర్ధసేకరణవిద్యానిధాన,
ఆంధ్ర వృద్ధరాజకీయ విజ్ఞాన వచోధురీణ.

**భారతప్రధాని నెహ్రూ—**
మౌంట్ బ్యాటన్ కుటుంబ మిత్ర,
అంతర్జాతీయరంగ యశఃచరిత్ర.

**ఉపప్రధాని పటేల్—**
అహింసాపూర్వక అఖిల
రాజసింహాసన శిరఃచ్ఛేద పరశురామ.

**మాజీప్రధాని రెడ్డియార్—**
నిష్పాక్షికపాలనాదక్ష,
సంశయగ్రస్త ముకిళిత మానస.

**ప్రధాని కుమారస్వామిరాజా—**
కామరాజప్రియ, అయాచిత అమాత్య
పదవీ విభూషిత.

**కామరాజునాడార్—**
నిష్కామ; నిరాడంబర, రాజకీయాధికార
నిర్మాణచతుర.

**ప్రకాశంపంతులు—**
పదవీ వ్యామోహ మోహినీ పరిరంభ తృష్ణా
వృద్ధ రసికాగ్రేసర.

**ఆచార్య రంగ—**
పదవీ వ్యామోహదూర,
నిర్వ్యాజ సేవావిభూషణ.

**ఆర్థికమంత్రి గోపాలరెడ్డి—**
సందర్శనప్రేక్షక కస్సు బుస్సు ధురీణ,
నిష్పాక్షిక పాలనా కుతూహల పారీణ.

**కళా వెంకటావు—**
జమీందారీ విధ్వంసక కళా కృతకృత్య
చాణక్య, చీఫ్ పాపులారిటీకారణ
అఖిలజన బాహ్య మైత్రీసఖ్య.

**తెన్నేటి విశ్వనాధం—**
జమీన్‌దారీపక్ష సమర్ధనక్రియాభ్రష్ట
కాంగ్రెస్‌నాయక.

**కాశీశ్వరావు—**
వివిధరాజకీయముతా ఖండికభక్తప్రియ.

**మీర్జాపూర్ రాజా—**
కృష్ణవేణీ (నది) పరిత్యాగానంతర
శోభిత చిత్రకళాదర్శక

**అంజలీదేవి—**
కీలుగుఱ్ఱీభూత నాట్యయశోవిరాజిత.

**తిక్కవరపు రామిరెడ్డి—**
కటుభాషణ స్వభావ, సారస్వత
పరిపోషక వితరణ దానవిద్యావిభవ.

**ఏ సి సుబ్బారెడ్డి—**
ఆశ్రిత సర్వరాజకీయపక్షప్రియ-

**వంగల్లు కోదండరామరెడ్డి—**
స్థానికసంస్థోద్యాన వసంత నిరీక్షిత
పికరాజ.

**మన్నేవల్లి హనుమంతు—**
రాజకీయభూదాన అభినయ బలిచక్రవర్తి.

**పెరుమాళ్లునాయుడు—**
రాజకీయ రణరంగ బాహ్యతటస్థ
కృత్రిమసాధు స్వభావ నటనాప్రవీణ.

**బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి—**
ఆకాంక్షపదవీ వైముఖ్య ప్రవరాఖ్య.

**కె. నారాయణరావు—**
ఉభయపక్ష పరితృప్త నటన విద్యాకౌశల.

**మరుపూరు కోదండరామిరెడ్డి(హాలికుడు)—**
సుందరకోమలవిలాస నిర్ముక్త
యశశ్శోభాయమాన.

**బెజవాడ శివకోటారెడ్డి—**
అనిచ్ఛాప్రారబ్ధలబ్ధ స్వతంత్రభావపోషక.

**వాకాటి వీరరాఘవరెడ్డి—**
రోగబాధితప్రజా నిష్కామసేవా పరి
తోషిత హృదయ

**నెల్లూరు వెంకటరెడ్డి—**
మైకాలక్ష్మీకటాక్షప్రోద్దీత నానాముఖ
సినిమా భవననిర్మాణప్రియ,

**గోగినేని వెంకటసుబ్బయ్య—**
సింహపురీ సామైన్దత్త భాగ్యకారణ
స్వసంఘ,స్వకవీ, స్వమండల, పోషక
దానప్రకాండ

**రామానాయుడు—**
ఆచార్యరంగా వివిధరాజకీయభావ
సమర్ధనాక్ష-

**ఇంటి కృష్ణరావు—**
నానావిధ ఆర్భాట కలుషరాజకీయ
ప్రభావ సంశోభిత-

—చిత్రగుప్తుడు.




డోంగ్రే గారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.




నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘపత్త్రమున

ప్రతి ఆదివారము ప్రకటింపబడును.

ం పుటము ౧ | 23=3=30 | నెల్లూరు | సంచిక

## కృషీవలుడు.

„సైరికా, నీవుభారతస్వాతలాత్మ
గౌరవపవిత్రమూర్తివి! శూరమణివి!
ధారుణీపతి పాలనదండమెవుడు
నీహలంబుకన్నను బ్రార్థనీయమగునె?"

„దైనికావశ్యకమ్ముల దాటిపోవ
వెగుర రెక్కలురాని నీయిచ్ఛలెవుడు;
శైరుపచ్చలె యవధిగా బ్రాకుచుండు
[illegible]"

„పొద్దువొడిచినదాదిగా బొద్దుగ్రుంకు
వఱకు గష్టింతువేగాని యిరుగుపొరుగు
వారిసంపదకై యీసుగూరబోవ
వెంతనిర్మలమోయి, నీహృదయకళిక!"

„వల్లెమెల్లయె సర్వప్రపంచసీమ!
ప్రియయొకర్తెయె రమణీయవిగ్రహంబు!
బంగరుంబంటపొలములే భాగ్యనిధులు!
అనుదినపరిశ్రమమె మతమగునునీకు."

„ఉండితిన్నను లేక వస్తున్నగాని
యానచేయవు పరులకష్టార్జితంబు!
నాగలెత్తగ నీవంచకరుగు నతిథి